
18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 6 డిసెంబరు 2024 పేజీలు 8



# రేపు బాపట్లకు

# సీఎం చంద్రబాబు, లోకేష్ రాక

**మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి**

**ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**ఏర్పాట్లు పరిశీలించిన ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారథి, మంత్రులు గొట్టిపాటి, అనగాని**

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు గురువారం బాపట్లకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలు, సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు హాజరయ్యేందుకు వస్తున్నందున పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్ ఆఫ్ వార్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే కార్యక్రమానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సభావేదిక, ప్రాంగణం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో 919 మంది విద్యార్థులు నమోదు కాగా, ప్రస్తుతం 818 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని మంత్రులకు కలెక్టర్ వివరించారు. తరగతి గదులు విశాలత లేకపోవడంతో

మిగతా 3లో

# రూ.52 లక్షలు మింగేశారు!!

**రోడ్ల పునరుద్దరణకు బిపిసిఎల్ ఇచ్చిన డిడిని ఇతర ఖాతాలలో జమ**

**జనరల్ ఫండ్‌లో జమ చేయకుండా కాజేసిన వైనం**

**జడ్పీలో భారీగా అవినీతి జరిగినా సంబంధం లేదనే ధోరణిలో ప్రజాప్రతినిధి**

**గతంలో పని చేసిన జడ్పీసిఇఓ, అకౌంట్ ఆఫీసర్లే కారకులు**

**జడ్పీ అక్రమాలపై సిబిసిఐడికి డిమాండ్ చేస్తున్న అధికార పార్టీ**

జిల్లా పరిషత్తు కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. సిబ్బంది నుంచి అధికారుల వరకు ఇష్టారీతిన దొరికినకాడికి కాజేశారు. పెద్ద తలకాయల సహకారంతో జిల్లా పరిషత్తులో జరిగిన కొత్త స్కాంలు బట్టబయలు అవుతున్నాయి. ఏకంగా ఓ ప్రజాప్రతినిధి సహకారంతో అక్కడి అధికారులు 52 లక్షలను సొంత ఖాతాలకు మార్చుకోవడం జిల్లాలో పెనుదుమారాన్ని రేపుతుంది. జడ్పీ అక్రమాలపై సిబిసిఐడి విచారణ జరపాలని అధికార పార్టీ డిమాండ్ చేస్తోంది.



సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లా పరిషత్తు అక్రమాలు ఎక్కడికి వెళ్లి అగుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు అప్పటి వైకాపా ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా పరిషత్ నిధులకు భారీగా గండికొట్టారు. తాజాగా భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ పనులకు సంబంధించి ఎలాంటి ఫైల్స్ రూపొందించకుండానే పనుల కోసం వచ్చిన 52 లక్షలను ఓ ముఖ్య అధికారితో పాటు కొందరు సిబ్బంది కాజేసిన వైనం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. జిల్లాలోని వివిధ గ్రామీణ రోడ్లు వెంట మల్టీ ప్రొడక్ట్ పెట్రోలియం పైపులైను ఏర్పాటుకు 16 అంగుళాల డయా అండర్ గ్రౌండ్ నిర్మాణం, 40 అంగుళాల హెచ్‌డిపిఈ ద్వారా ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నిర్మాణం చేయడం అనంతరం భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నుండి ఎక్కడ రోడ్లు తవ్వినా మరలా

మిగతా 3లో



8 లో...

# ప్రతి ధాన్యం బస్తాను కొనుగోలు చేస్తాం

మంత్రి కొలుసు పార్థసారథి

# నేటి నుంచి 'రెవెన్యూ సదస్సు'లు ప్రారంభం

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**అవినీతి, అక్రమాల అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ స్వామి వెల్లడి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాధితులకు న్యాయం, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుని భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించమన్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ నెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు ఉన్నందున గురువారం ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై ఆయన ప్రకాశం భవనంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'మీ కోసం' అర్జీలలో 70-90 శాతం రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి వస్తున్నందున వీటికి శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వాస్తవానికి ఈ సదస్సులను ఆగస్టులోనే నిర్వహించాలనుకున్నప్పటికీ అధికారుల బదిలీలు, వరదల నేపథ్యంలో కొంత ఆలస్యం జరిగిందన్నారు. చుక్కల భూములు, 22(ఏ) జాబితాలోని భూముల పైనా అధికారులు ఈ సందర్భంగా ప్రత్యేకదృష్టి సారిస్తారని చెప్పారు. అక్రమ ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్లను కూడా ఈ సదస్సుల ద్వారా గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు



మిగతా 3లో




8 లో...

# యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



8 లో...

# విద్యుత్తు అధికారులతో మంత్రి గొట్టిపాటి క్షేత్రస్థాయి సమీక్ష

**రానున్న ఆరు నెలలకు సంబంధించి శాఖాపరమైన చర్చ**

**ప్రజలపై భారం తగ్గించేలా విద్యుత్ కొనుగోళ్లు**

**డిమాండ్, సరఫరాల అంచనాపై మంత్రి దిశానిర్దేశం**

# ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఇస్లాంపేట లోని పెద్ద మసీదు దగ్గర మూడు రోడ్ల సెంటర్లో 8 డిసెంబర్ 2024 వ తేదీన అనగా వచ్చే ఆదివారం రోజున ఉదయం తొమ్మిది గంటలకు హైదరాబాద్ లో పేరు గాంచిన మస్రికి యునాని వైద్యశాల ముఖ్యులు డాక్టర్ సాధియ ఫాతిమా బృందం చే బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయబడుతుంది అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు.ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ వచ్చే ఆదివారం మాజీ సైనికుల ఆధ్వర్యంలో జరుగు ఉచిత మెగా యునాని వైద్య శిబిరంలో అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడును అని తెలియజేశారు. ముఖ్యంగా స్త్రీ సంబంధిత వ్యాదులు, బి పి, షుగర్, డయాబెటిస్, రక్త హీనత, నరాలు, ఎముకలు, కిడ్నీలు, గుండె సంబంధిత మొదలగు అన్ని రకాల వ్యాధులకు మందులు ఇస్తారు కనుక బాపట్ల పట్టణం, బాపట్ల పరిసర ప్రాంతాల ప్రజలు, మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు షేక్ అల్లావుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఆఫీసు ఇన్చార్జి సత్యానందం లు పాల్గొన్నారు.

## ఘంటసాల 102వ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగు సినిమా సంగీత జగతిలో ఘంటసాల ఒక ధృవతార అని సప్తస్వర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కోటి రాజ్ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సప్తస్వర సంగీత కళాశాలలో డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం 6-00 గంటలకు జరిగిన ఘంటసాల 102వ జయంతి సభకు కోటిరాజ్ అధ్యక్షత వహించారు. ఘంటసాల దాదాపు 660 సినిమాలలో పదివేల పైచిలుకు పాటలు పాడారని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఘంటసాల గానం చేసిన భగవద్గీత తరతరాలకు అజరామరంగా ఉంటుందని తెలియజేశారు. సభానంతరం సంగీత కళాశాల ఉపాధ్యాయినులు అల్లూరమ్మ, నాగమణి, శోభారాణి, రమణమ్మ, సంగీత కళాశాల విద్యార్థులు ఘంటసాల గీతాలు గానం చేసి ఘంటసాలకు నీరాజనాలు సమర్పించారు.

## సినిమాలు చూస్తూ కాలం గడుపుతున్న అంబటి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అధికారం కోల్పోయి ప్రస్తుత పరిస్థితులలో ఏమి చెయ్యాలో తెలియక వైసిపి ఎమ్మెల్యేలు అందరూ పుష్ప సినిమా గురించి ట్వీట్ పెడుతున్నారని వైసీపీ నేత అంబటి రాంబాబు ను బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు అంబటి రాంబాబు సంజన,సుకన్యాతో తిరగడం,ఫోన్లో మాట్లాడటం,మసాజ్ లు చేసుకోవడం సరిపోయిందని, ప్రజలందరు తిరస్కరించి ప్రతిపక్షం హోదా కూడా లేకుండా చేస్తే ఇప్పుడేమో పుష్ప వైల్డ్ ఫైర్ కాదు, వరల్డ్ ఫైర్ అని ట్విట్టర్లో పెట్టడం తప్ప ఏమి చేయలేరని ఎద్దేవా చేశారు. త్వరలోనే మీరు చేసిన అవినీతి మొత్తం ఆధారాలతో సహా బయటికు వస్తుందని శ్రీనివాసరావు అన్నారు.

## గ్రంథావిష్కరణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సౌజన్యంతో అంతర్జాతీయ పద్మ నాటక నట దర్శకులు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ కళా రత్న గుమ్మడి గోపాలకృష్ణ చే రంగస్థలం నట ప్రయోక్త సాహితీవేత్త చరిత్ర పరిశోధకులు మన్నే శ్రీనివాసరావు రచించిన నవరస నాట్య కళానిధి కె.ఎస్. టి.సాయి అనే గ్రంథావిష్కరణ మహోత్సవం విజయలక్ష్మి పురం రోటరీ కళ్యాణమండపం నందు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తారని కవి, వక్త. బండా బాబు గురువారం బాపట్ల సీనియర్ సిటిజన్స్ కార్యాలయం నందు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.బ్రహ్మం, ఏ సి. వెంకటేశ్వర్లు, మోహన్ కుమార్, బి.వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ వర్మ పాల్గొన్నారు.

## ఐజాక్ మాస్టర్ జన్మదిన వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మోడ్రన్ రీచ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ ఐజాక్ మాస్టర్ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు,వేమూరు సిఐ ఆంజనేయులు హాజరై ఐజాక్ మాస్టారుచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బంధువులు స్నేహితులు సంఘ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జనవరి 7 వరకు గ్రామ రెవెన్యూ సదస్సులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ఈనెల ఆరో తేదీ నుండి 2025 జనవరి 7వ తేదీ వరకు రేపల్లె మండలంలోని అన్ని గ్రామాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ రెవెన్యూ సదస్సులు జరుగుతాయని రేపల్లె మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన షెడ్యూలు వివరాలను ఆయన తెలిపారు. ఈనెల ఆరో తేదీ నుండి ఉదయము సాయంత్రం రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. ఆరో తేదీ పేటేరు,మోర్ల వారి పాలెం, పదో తేదీ పెను మూడి, చాట్రగడ్డ, 12వ తేదీ నల్లూరు నార్త్, నల్లూరి సౌత్,13వ తేదీ కామరాజు గడ్డ నార్త్. కామరాజు గడ్డ సౌత్, 17వ తేదీ సింగుపాలెం, నల్లూరుపాలెం గ్రామాల్లో, 18వ తేదీ చోడయపాలెం, విశ్వేశ్వరం గ్రామాల్లో.19వ తేదీ కైతేపల్లి, ఏ రాట్ లంక, 21వ తేదీ బొందలగరువు వడ్డీ వారి పాలెం గ్రామాల్లో,24వ తేదీ గంగ డిపాలెం చెన్నుపల్లి వారి పాలెం, 26వ తేదీ రాజు కాలువ లంకె వాని దిబ్బ, 28వ తేదీ మొల్లగుంట తుమ్మల, గ్రామాల్లో 31వ తేదీ పోటు మెరక, జనవరి రెండో తేదీ ఉప్పుడి గుడ్డికాయలంక, జనవరి 4 బేతపూడి రేపల్లె టౌన్,జనవరి 7వ తేదీ కారుమూరు ఆరవ పల్లి, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తాసిల్దార్ తెలిపారు. ఈ సదస్సులో షెడ్యూలు ప్రకారం రేపల్లె మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు తగు ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సుల విషయమై గ్రామమునందు చాటింపు ద్వారా తెలియజేసి గ్రామ సర్వేయర్లతో కలిసి గ్రామ యావత్తు గ్రామ రికార్డులతో రెవెన్యూ పద్ధతులకు అధికారులు హాజరుకావాలని తాసిల్దార్ కోరారు. ఈ సదస్సులో తహసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్,దేవాదాయ శాఖ ప్రతినిధి,రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, తదితరులు పాల్గొంటారని కావున ఆయా గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ శ్రీనివాసరావు కోరారు.

# వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులుగా నరహరి, రవిప్రసాద్





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యులుగా వేమూరు గ్రామానికి చెందిన గొట్టిపాటి నరహరి ప్రసాద్,జంపని గ్రామానికి చెందిన వెల్పుల రవి ప్రసాద్ లు నియమితుల య్యారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధి కారాల నుంచి నియామకపు ఉత్తర్వు లు అందా యి.అభి వృద్ధి కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే ఆనంద బాబు,కమిటీ సభ్యులుగా గొట్టిపాటి నరహరి ప్రసాద్, వేల్పుల రవి ప్రసాద్,స్థానిక వైద్యాధికారి,ఎంపీడీవో శివన్నారాయణ, గ్రామ పంచాయతీ సర్పంచ్ సజ్జ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, కార్య నిర్వహణ అధికారి భూపతిరెడ్డులు సభ్యులుగా కొనసాగను న్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీని నియమించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కమిటీ సభ్యులుగా నరహరి ప్రసాద్,రవి ప్రసాద్ ల నియామకం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# ఆరోగ్యవంతమైన నేలతో ఆహారాభివృద్ధికి దోహదం



బాపట్ల మేజర్ న్యూస్: నేల నుండి అన్నీ పొందే మనం నేలకు ప్రాధాన్యమివ్వాలని, నేల సంరక్షణ పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రతి ఒక్కరి ప్రధానోద్దేశం కావాలని, ఆరోగ్యవంతమైన నేల ఆహారాభివృద్ధికి తోడ్పడుతుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా నిర్వహించబడిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు మట్టి గణాంకాల సేకరణ, పర్యవేక్షణ, నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. నేలల స్వభావానికి తగిన పంటలను వేసుకోవాలని, నేల భూసారాన్ని అంచనా వేసి మాత్రమే రసాయనాలను, పురుగు మందులను మోతాదుకు మించకుండా వాడాలన్నారు. భూమికి హానికరంగా సంభవిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, తద్వారా నేల ఆరోగ్యంగా ఉండటమేకాక పర్యావరణ పరిరక్షణ కూడా చేపట్టినట్లవుతుందన్నారు. పూర్వ ప్రాచార్యులు డా.పి.ఆర్.కె.ప్రసాద్, డా.వి.శంకర రావు, సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెడ్ డా. ఎం.లత నేలల పరిరక్షణపట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులకు వ్యాస రచన, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లపై దాడులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లెలో గురువారం పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులో తీసుకున్నట్లు స్థానిక ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. వారి వద్ద నుండి 5350 నగదును స్వాధీనం చేసుకొని వారిని కనిగిరి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. మండలంలో పేకాట, కోడిపందాలు, బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కఠినంగా తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## భట్టిప్రోలు
## వీఆర్ఏ మస్తాన్ మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ రెవెన్యూసహాయకుడు(వీఆర్ఏ) మండ్రు మస్తాన్(67) గురువారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్నమస్తాన్ సహచరులు, రెవెన్యూ సిబ్బంది మృతదేహాన్ని సందర్శించిశ్రద్ధాంజలి ఘటించారు.

## కానరాని సమాచార హక్కు చట్టం 2005 బోర్డు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యాలయంలో జరిగే పనులు, ఖర్చులు, నిధుల వివరాలు, తెలుసు కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమాచార హక్కు చట్టం 2005 ను తీసుకువచ్చింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్ళగానే ముందుగా పౌరులకు దర్శనమిచ్చే బోర్డు సమాచార హక్కు చట్టం. ప్రభుత్వ కార్యాలయ అధికారిక వెబ్సైట్ నుంచి సమాచారం ఎలా పొందాలి? అధికారుల వివరాలు, కార్యాలయం చిరునామా, సమాచార ఇచ్చే అధికారి వివరాలు తదితర వివరాలు పొందుపరిచి ఉంటాయి. కానీ బాపట్ల మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయం నందు మాత్రం పౌర సమాచార అధికారి నిబంధనలో అందుకు విరుద్ధంగా ఉన్నాయి. కావున అధికారులు స్పందించి సమాచార హక్కు చట్టం 2005 బోర్డు ప్రజలకు అందుబాటులో ఉంచాలని అభిప్రాయం తెలిపిన పలువురు పౌరులు.

## నేటి నుంచి రెవెన్యూ గ్రామసభలు

-తహసిల్దారు శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేర, బాపట్ల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం భట్టిప్రోలు మండల పరిధిలో ఈనెల ఆరవ తేదీ నుండి 2025 జనవరి 7వ తేదీ వరకు మండల పరిధిలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దారు ఎం శ్రీనివాసరావు గురువారం తెలిపారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న రైతుల సమస్యలను అర్జీల ద్వారా స్వీకరించి 2025 ఫిబ్రవరి 22వ తేదీ నాటికి సాధ్యమైనంత మేర సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 6వ తేదీ ఉదయం 10 గంటలకు ఓలేరు,మధ్యాహ్నం గం 2లకు కన్నెగంటి వారి పాలెం,10న సూరేపల్లి,12వ తేదీ పెదలంక,17వ తేదీ ఉదయం పెసర్లంక, మధ్యాహ్నం చింతమోటు,19వ తేదీ వెల్లటూరు,21న పెదపులివర్రు,27న అద్దేపల్లి, మధ్యాహ్నం అయిలవరం,28న భట్టిప్రోలు,2025 జనవరి 2వ తేదీ పల్లికోన,మధ్యాహ్నం రాచూరు,4న గొరిగపూడి,7న ఉదయం కోనేటిపురం,మధ్యాహ్నం ఆళ్ళమూడి గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహశిల్దారు శ్రీనివాసరావు తెలిపారు.

## రాములమ్మ నేతి బిర్యాని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీరాల రోడ్డులోని రాములమ్మ నేతి బిర్యాని పాయింట్ ప్రారంభోత్సవం చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

**- శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.
ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ప్రశాంతంగా రైల్వే యూనియన్ ఎన్నికలు



బాపట్ల, మేజర్‌న్యూస్: దక్షిణ మధ్య రైల్వేలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు గురువారం 5వ తారీకు బాపట్ల రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. ఐదేళ్లకోసారి చొప్పున 2019లో జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడుతూ ఇప్పుడు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం, రైల్వే మజ్దూర్ యూనియన్, ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ పోటీలో ఉన్నాయి. ఈ పోటీలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అభ్యర్థి సి ఎస్ శంకర్రావు జోనల్ సెక్రటరీగా మంచి మెజార్టీ కైవసం చేసుకుంటారని బాపట్ల రైల్వే ఎంప్లాయిస్ ను విచారించగా వారు తెలిపిన సమాచారం.

## బాలల చట్టాలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు విద్యార్థుల దశ నుంచే బాలల చట్టాలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. బాలల హక్కుల పై వంద రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం రావికంపాడు మండల పరిషత్ పాఠశాలలో బాలికలకు అవగాహన సదస్సు జరిగింది.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీచీతిరాల కళ్యాణ మండపంలో గురువారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అర్ధవీడు, కంభం మండలాల నాయకులతో సమావేశం అయ్యారు. గ్రామ పంచాయతీలలోని నాయకులు కార్యకర్తలతో భేటీ అయ్యి గ్రామంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై చర్చించారు. గత వైసీపీ పాలనలో గ్రామాల్లో జరిగిన నష్టాన్ని అధిగమించి గ్రామాల్లో విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన దిశగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల్లో ప్రతి టీడీపీ కార్యకర్త గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకొని రావాలని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు, కంభం మండల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్



కొండేపి, మేజర్‌న్యూస్: అభివృద్ధి పేరుతో కొండేపి పంచాయతీ నిదులను అప్పటి పంచాయతీ కార్యదర్శి ప్రస్తుతం ఇన్చార్జి కార్యదర్శి బిల్లా అంకయ్య సుమారు యాభై లక్షలకు పైగా పంచాయతీకి సంబందం లేని వ్యక్తుల పేర్లు మీదకు పంచాయతీ నిందితులను బదలాయించి సోమ్ముచేసుకున్నరన్న ప్రచారం కొండేపిలో జోరుగా వినిపిస్తుంది పంచాయతీ నిదుల అవినీతిపై ఇటీవల పత్రికలో వార్తలు ప్రచురించి నప్పటికి అధికారులు కాని నాయకులు కానీ చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు ఇటీవల కొండేపిలో జరిగిన తెలుగుదేశం పార్టీ పరిపాలన 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్‌కు పంచాయతీ కార్యదర్శి అంకయ్య అవినీతి అక్రమాలపై స్థానికులు జిల్లా కలెక్టర్‌కి పిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ సభలోనే ఉన్నటువంటి జిల్లా పంచాయతీ అధికారిణి కి విచారించాలని ఆదేశాలు జారీ చేశారు. అయినా పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయతీ అధికారి నెలలు గడుస్తున్నా పంచాయతీ నిదులు దుర్వినియోగంపై ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వంలో వాలంటరీగా పనిచేసినటువంటి పచ్చవ ప్రవీణ్‌ని పంచాయతీ కార్యదర్శి ప్రధాన అనుచరుడుగా పెట్టుకుని అయిన చేసేటటువంటి అన్యాయ అక్రమాలకు ఉపయోగించి ప్రవీణ్ పేరుమీదకు లక్షల రూపాయలు పంచాయతీ నిదులు బదలాయించి సోమ్ము చేసుకున్నారు ప్రవీణ్ కి సంబంధించిన కొండేపి ఎస్‌బిఐ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 52001259122624, కార్పొరేషన్ బ్యాంక్ ఖాతా నెంబరు 52010125912 2624కి లక్షల రూపాయలు పంచాయతీ నిదులు బదలాయించి కార్యదర్శి సోమ్ముచేసుకున్నారు.

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ తుషార్



బాపట్ల, మేజర్‌న్యూస్: డిసెంబర్ 7 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి లతో కలిసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, సభా వేదిక వద్ద, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ ఏర్పాట్లు, తీసుకుంటున్న భద్రత చర్యలను పరిశీలించారు. అనంతరం హెలిపాడ్ నుండి మున్సిపల్ హైస్కూల్ వరకు ముఖ్యమంత్రి వాహన శ్రేణి వెళ్లే మార్గాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవాలి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖరబాబు, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల, చీరాల డిఎస్పీ లు రామాంజనేయులు, మొయిన్ లు, ఇతర పోలీస్ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోళ్లపాలెంలో బంగారు ఆభరణాలు చోరీ





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం కోళ్లపాలెం గ్రామానికి చెందిన నీలా నాగరాజు ఇంటిలో చోరీ జరిగినట్లు భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు తన కుటుంబ సభ్యులతో కలసి డిసెంబర్ ఒకటవ తేదీన ఊరికి వెళ్లాడన్నారు.మరల తిరిగి 4 న రాత్రి వచ్చి ఇంటి లోపల చూసుకొనగా తన ఇంటి బీరువా పగలగొట్టి ఉందన్నారు. అందులోపెట్టిన బంగారపు ఆభరణాలు పోయినవని నాగరాజు తెలిపాడన్నారు.వాటిని గ్రామానికి చెందిన దోవా కార్తీక్ అనే వ్యక్తి తీసి ఉంటాడని అనుమానంగా ఉన్నదని నాగరాజు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడని ఎస్ఐ తెలిపారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివయ్య తెలిపారు.

## రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లర్లు సీజ్ చేస్తాం: మంత్రి పార్థసారథి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రి పార్థసారథి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు గురువారం పరిశీలించారు. ఈ సంధర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఇప్పటికీ 30% కోతలు అయ్యాయి ఇంకా కోతలు త్వరగా అవ్వచేయాలని అన్నారు.

## కొల్లూరు రైస్ మిల్లులను పరిశీలిస్తున్న మంత్రులు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు రైస్ మిల్లును పరిశీలించిన రాష్ట్ర మంత్రులు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు.

## నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కల్లిపాలెం గ్రామంలో టిడిపి నాయకుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డి వి ఆర్) ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ప్రారంభించిన నాగేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టత మహెూత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నాయకులు శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని నాగేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ జరిపించారు. స్వామివారికి పూలు పట్టు వస్త్రాలు అర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడుసుమళ్ళి సుబ్బారావు (స్వాములు), శ్రీనివాస్ రావు, సాంబశివరావు, నాంచారయ్య, బలగాని సుబ్బారావు, గ్రామ ప్రజలు పాల్గొని సందర్భంగా డివిఆర్ కు దృశ్యాలవాలతో ఘనంగా సత్కరించారు.

## హెచ్‌పిసి సెంటర్ల ఏర్పాటును వేగవంతం చేయాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు హెరిటేజ్ ప్లాంట్ పరిధిలోని గ్రామాలలో హెచ్ పి సి సెంటర్లో ఏర్పాటును వేగవంతం చేయాలని హెరిటేజ్ సి ఓ ఓ సాంబమూర్తి అన్నారు.గురువారం సాయంత్రం భట్టిప్రోలు హెరిటేజ్ ప్లాంట్ ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ అయ్యేవిధంగా సెంటర్లోను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.హెచ్పిసి సెంటర్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా హెరిటేజ్ సంస్థ యాజమాన్యం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజ యవాడ రీజినల్ హెడ్ నాగ అప్పారావు,భట్టిప్రోలు యూనిట్ మేనేజర్ షేక్ ఖాదర్ వలీ, సూపర్వైజర్లొన్న నాగేశ్వ రరావు, ప్రసాద్,మొబైల్ టీం ప్రసాద్, మరియు భట్టిప్రోలు హెరిటేజ్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్ర వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఇంటూరి కృషి

## రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలని పిలుపు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో ప్రధాన రహదారి అయిన గుడ్లూరు వెళ్లే రోడ్లో కందుకూరు పట్టణానికి సమీపంలో కొద్దిపాటి వర్షానికి ఎర్ర వాగు రోడ్డుపై ప్రవహించి ప్రజలు ప్రయాణించడానికి వీలు లేకుండా చాలా సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. దీంతో ఎమ్మెల్యే సమస్యకు శాశ్వత పరిష్కారానికి నెల్లూరు కలెక్టర్ కు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. డిఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా బ్రిడ్జి ఏర్పాటు చేయలన్నారు.

**రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి**

గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 6 వ తేదీ నుంచి జనవరి 8 వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి రెవెన్యూ సదస్సులు జరుగుతా యని కావున ప్రజలు ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో రీ సర్వే పేరిట ఒకరి భూమి మరొకరికి ఆన్లైన్ చేయటం, రికార్డుల్లో భూమి కొలతల్లో మార్పులు లాంటి పలు సమస్యలు తో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న కూట మి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం మీయొక్క గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని తెలి పారు. కందుకూరు నియోజకవర్గం లో రైతులు ఎవరైనా భూ సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మీ మీ గ్రామాలలో నిర్వహించు రెవెన్యూ సదస్సుల ద్వారా భూ



సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు సమర్పిస్తే తగు విచారణ చేసి త్వరితగతిన సమస్యను పరిష్కారం చేస్తారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా పడిపూజ మహోత్సవం

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని అల్లూరు రెడ్ల పాలెం గ్రామంలో చీరాల శివ నాగిరెడ్డి, చేతుల మీదగా గురువారం పడిపూజ మహోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, వెంకటేశ్వర స్వాములు, భవానీలతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రాత్రి 12 గంటల వరకు భజనలో నిమగ్న మయ్యారు. అయ్యప్ప సేవలో తరించటంతో పాటు అందరికీ భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం అయ్యప్ప కృప, పూర్వజన్మ సుకృతమని భిక్ష దాతలైన పుణ్య దంపతులు తెలిపారు. మాలధారణ యొక్క విశిష్టత , జీవితంలో మాలాధారణ తర్వాత కూడా పాటించవలసిన ఎన్నో జీవిత సత్యాలను గురు స్వామి అయిన కట్టు శ్రీనివాస్ రెడ్డి వివరించారు. పూజ అనంతరం స్వాములు, విడి స్వాములు తృప్తిగా దాత కుటుంబాలను ఆశీర్వదించారు.



# మార్పు రాని సిబ్బందిపై పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం:ఎంపిడిఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్:ఈ మండలంలో 15 సచివాలయ కార్యాలయాలు ఉన్నప్పటికీ సిబ్బంది అలా వచ్చి వెళ్తున్నట్టు పత్రికలు కూడా ప్రచురించడం జరిగిందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి గురువారం తనను కలిసిన విలే కరులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారు అది కాదు కావాల్సింది ఉద్యోగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉండాలి, కానీ కొంతమంది బయోమెట్రిక్ వేసి వెళ్తున్నట్టు సమాచారం కూడా తన వద్దకు ఇప్పుడిప్పుడే వస్తున్నాయని, త్వరలో ఈ మండలంలో ఉన్న సచివాలయంపై తనిఖీలు చేస్తామన్నారు. అప్పుడు ఆ క్షణములో సచివాలయంలో సిబ్బంది లేకపోతే ఆయా శాఖపై జిల్లా అధి కారికి ఫిర్యాదు చేస్తామని వాటితోపాటు మెమో కూడా జారీ చేస్తామన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



దర్శి, మేజర్‌న్యూస్: మండలం లోని వెంకటా చలక్షేత్రమందు గురు వారం అనాథ వృద్ధుల కోసం ఉచిత వైద్య శిబి రమును ఏర్పాటు చేయ డం జరిగింది. దరిశికి చెందిన పలువురు వైద్యుల సహకారంతో అనాథ వృద్ధులకు హెల్త్ చెకప్ చేయించి, ఉచితంగా మందులు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా దర్శి సిఐ రామారావు మాట్లాడుతూ అనాథలకు అండగా నిలిచిన మానవత సేవా సంస్థ అని కొనియాడారు. డాక్టర్ సుమంత్ సీజనల్ వ్యాధుల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. దర్శి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ సుమన్ ,మీనాక్షి హాస్పిటల్ డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ మల్లారెడ్డి, సుబ్బారెడ్డిమానవత ఛైర్మన్ దేవతి వరప్రసాద్, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, కన్వీనర్ కె.శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ వేణు, సభ్యులు రిటైర్డ్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, జె.సుశీలమ్మ హెల్త్ ఎ.ఎన్. యం.లు, ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో ఏఎస్ఎల్ బందోబస్తు అమలు

బాపట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా పర్యటన పురస్కరించుకొని ఏ ఎస్ ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) నిర్వహించిన జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడిలు. రాష్ట్ర ముఖ్యమంత్రి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి డిసెంబర్ 7 శనివారం బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలకు విచ్చేయనున్న నేపథ్యంలో గురువారం అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి ముందస్తు భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్.ఎస్.జి, ఇతర విభాగాల అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు నిర్ణయించిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ మ్యాప్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ బారికేడ్లు ఏర్పాట్లు, సభా వేదిక ఏర్పాటు, సభా ప్రాంగణం లోపలకి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వచ్చే/పోయే మార్గములు, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే



టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించే ప్రదేశాల వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాలకు పార్కింగ్ కు, అదేవిధంగా ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఎస్.ఎస్.జి అధికారులు, పోలీస్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పమిడి రంగయ్య మృతి పార్టీకి తీరనిలోటు

## పొందూరులో దశదిన కర్మలో మార్కెట్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య

టంగుటూరు, ఒంగోలు, మేజర్‌న్యూస్: పమిడి రంగయ్య తెలుగు దేశం పార్టీకి తీరని లోటని రాష్ట్ర మార్కెటింగ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. టంగుటూరు మండలంలోని పొందూరు గ్రామంలో జరిగిన దశదిన కర్మలో పాల్గొన్నారు. రంగయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు. పమిడి రంగయ్య పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పొలంలో నీరు... రైతుల కంట కన్నీరు

**తుపాను ప్రభావంతో రైతులు విలవిల**


**అల్లాడుతున్న రైతులు**

**భూమిలో తేమ ఆరే కొద్దీ పంటకు నష్టం**

**పెరుగుతుందంటున్న రైతు రావి నాగార్జున**

పామూరు, మేజర్‌న్యూస్: మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డట్టుగా ఉంది ప్రస్తుతం రైతుల పరిస్థితి. ఫెంగల్ తుఫాన్ రైతుల వెన్నుల్లో వణుకు పుట్టిస్తుంది. నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాలలో మెట్ట ప్రాంతా లలో అన్నదాతలు సాగుచేసిన శనగ, మినుము, కంది, మిరప పంటలకు వర్షం తీవ్ర నష్టాన్ని కలిగించింది. సాగుచేసిన పంటలలోని నీరు నిల్వ ఉండడంతో పంటలు నేలకొరిగాయి. చేతి కంది వచ్చిన పంటలను కాపాడుకోలేక దీన స్థితిలో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. చేలో ఉన్న నీటిని బయటకు వెళ్ళబెట్టలేక తేమ ఆరే కొద్ది నష్టం పెరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మెట్ట ప్రాంతాలలో గత పది పదిహేను రోజుల క్రితం సాగు చేసిన శనగ పంటకు నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా





కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో భూమిలో తేమ శాతం ఆరే కొద్దీ శనగ పంట చనిపోతుందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. అధికార యంత్రాంగం చొరవ తీసుకొని వర్షాల తాకిడికి నష్టపోయిన పంటలను గుర్తించి వారికి న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**రైతులను ఆదుకోవాలి**



గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మెట్ట ప్రాంతం నల్ల రేగడిలో సాగుచేసిన శనగ పంటకు తీరని నష్టం వాటిల్లిందని సాగు చేసిన శనగ పంటలలో నీరు నిలువ ఉండడంతో భూమిలో తేమ శాతం ఆరే కొద్దీ శనగ మొక్క చని పోతుందని అధికార యంత్రాంగం పంటలను పరిశీ లించి రైతులకు న్యాయం చేయాలని పామూరు మండలంలోని గుమ్మలంపాడు గ్రామానికి చెందిన రైతు రావి నాగార్జున చౌదరి తెలిపారు.

- గుమ్మలంపాడు రైతు, రావి నాగార్జునచౌదరి

## యోగా టీచర్ నారాయణరెడ్డికి మదర్ థెరిస్సా సేవారత్న అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత 30 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు పోరుమామిళ్ల పట్టణంలోని మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా మథర్ థెరిస్సా సేవా రత్న పురస్కారం అందించారు. స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి ప్రతి ఒక్కరిని అభినందించాలనే సంకల్పంతో గురువారం స్వచ్ఛంద సేవకులకు అవార్డ్సుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికిఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి, చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా శేఖర్ రెడ్డి చేతుల మీదుగా మథర్ థెరిస్సా సేవారత్న అవార్డ్ అందుకోవడం జరిగినది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి బాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు మనుమడు సుంకరి చంద్రశేఖరనాయుడు, ప్రభావతి దంపతుల కుమారుడు రాకేష్ అమూల్య వివాహవేడుక గురువారం హైదరాబాద్ నాగోలులోని యస్‌వియం గ్రాండ్ నందు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, కోశాధికారి కదిరి బాలకృష్ణ, రక్షిత ఫార్మా కంపెనీ అధినేత చందన రామేశ్వరరావు, ఇరగని చలపతిరావు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ నేల దినోత్సవంపై రైతులకు అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు రైతు సేవ కేంద్రంలో గురువారం ప్రపంచ నేల దినోత్సవం-భూసార ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి యస్.వెంకటరావు మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీని ప్రపంచ నేల దినోత్సవంగా ప్రపంచం మొత్తం నిర్వహించబడుతుందని, రైతులు నేల భూసార ప్రాముఖ్యతను గుర్తించి నేలకు అందించాల్సిన పోషకాలను భూసారంను పెంపొందించడానికి జనుము, జీలుగ, పిల్లి పెసర పైరులను కొంతమేర పెంచి నేలలో కలియ దున్నుకో వాలని, భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా మాత్రమే ఎరువులను వాడాలని తగు సలహాలు, సూచనలు చేశా రు. ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాలు (సాయిల్ హెల్త్ కార్డ్స్) రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి.సుబ్బారెడ్డి, సంతనూతలపాడు గ్రామ వ్యవ సాయ సహాయకులు ఇ.దుర్గాప్రసాద్, మన్నం రామా రావు, చెరుకూరి యలమందయ్య, కాజా కోటిరెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుంచి రెవెన్యూ సదస్సులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి సంతనూతలపాడు మండలంలో ఈనెల 6వ తేదీ నుండి జనవరి 7వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు గ్రామ పంచాయతీలు, గ్రామాలు పరిధిలో జరగనున్నట్టు సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి. ఆదిలక్ష్మి వెల్లడించారు. ఈనెల 6న పెర్ణమిట్టలో గల గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి1 గంట వరకు,అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు పెర్ణమిట్ట ఇందిరానగర్లో ఈ రెవెన్యూ సదస్సులు ప్రారంభం కానున్నట్టు తహసీల్దారు ఆదిలక్ష్మి తెలిపారు. ఈనెల 7న ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు పెర్ణమిట్ట శాంతినగర్ నందు, అదే రోజున మధ్యాహ్నం రెండు నుండి ఐదు గంటల వరకు పెర్ణమిట్ట లోని పేర్లమాన్యంలో, ఈనెల 10న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఏండ్లూర్ గ్రామపంచాయతీలో, 11న ఉదయం నుండి సాయంత్రం వరకు మైనంపాడు గ్రామపంచాయతీ నందు, 12న ఉదయం 9 నుండి 1 గంట వరకు చంద్రపాలెం గ్రామపంచాయతీలో గంగవరం, చంద్రపాలెం గ్రామాలకు,మధ్యాహ్నం రెండు నుండి ఐదు గంటల వరకు బొడ్డువారిపాలెం గ్రామపంచాయతీలో ఈ రెవెన్యూ సదస్సులు జరగనున్నట్టు పేర్కొన్నారు.

# రైతు సేవా కేంద్రంలో ప్రపంచ నేల దినోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని దోర్నాల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ వారు ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ నేల ఒక అమూల్యమైన సహజ వనరు అని, నేల ఆరోగ్యంని కాపాడితే మానవుని మంచి ఆరోగ్యంని కాపాడినట్లు ఉంటుంది అని, ప్రస్తుతం రైతులు రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వలన నేల ఆరోగ్యం పాడు అవుతుందని తెలియజేసారు. భూసారా ప్రాముఖ్యతను, భూసారా పరీక్షల గురించి, అలాగే మట్టి సేకరణ విధానం, భూసారా పరీక్ష విశ్లేషణ పత్రాలు గురించి రైతులకు అవగాహనా కల్పించి, భూసారా పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని, పంట మార్పిడి చేయాలనీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి తప్పనిసరిగా మట్టి పరీక్ష చేయించు కోవాలని తెలిపారు. అలాగే మట్టి నమూనా పత్రాలను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ చైతన్య కుమార్, ఏ.ఏ.ఎం విశ్వనాధ్, శివ నాయక్ రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన: సీఐ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గిద్దలూరు నగర పంచాయితీ లోని స్థానిక సూర్య విద్యా నికేతన్ పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై సిఐ సురేష్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ అధికారులమని చెప్పి అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్‌తో జాగ్రత్త వహించాలని బ్యాంకు ఖాతా ఓటీపీ నంబరు చెప్పరాదని చెప్పారు. మీ తల్లితండ్రులకు ఈ సూచనలు తెలియజేసి వారు సైబర్ నేరాల బారిన పడకుండా చూడాలన్నారు. విద్యార్థినీలు సోషల్ మీడియాలో పరిచయమయ్యే అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆడపిల్లలు ఇంస్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్బుక్ ప్రొఫైల్ లకు ఈ ఫోటోలు పెట్టవద్దన్నారు. ఇక గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై వారికి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. తల్లితండ్రులు మీ గురువులు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మన దేశ భవిష్యత్తును చెడగొట్టేందుకు పక్క దేశాలు గంజాయి మత్తు పాదార్థాలను సరఫరా చేసి యువతను పాడు చేస్తున్నాయని యువత అటువంటి వాటిని గుర్తించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ మన దేశానికి ఉపయోగపడేలా యువత బాగా చదువుకోవాలని విద్యార్థులకు సిఐ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.బ్రహ్మానంద రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీగా ఆత్మీయ అభినందన సభకు తరలిరావాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: నేడు అవనిగడ్డ లో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు అభినందన సభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జనసేనపార్టీ అధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభకు సంబంధించిన డిజిటల్ పోస్టర్ ను జనసేన రేపల్లె పట్టణ టీమ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గ కూటమి కార్యకర్తలను, నాయకులను అవనిగడ్డ లో జరిగే అభినందన సభకు తరలిరావాలని కోరారు. పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా రేపల్లే విచ్చేయుచున్న సందర్భంగా జనసేన , టిడిపి బిజెపి పార్టీల అధ్వర్యంలో ఇసుకపల్లి నుండి అవనిగడ్డ వరకూ పాపారావుకు స్వాగతం పలుకుతూ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. ర్యాలీ అనంతరం అవనిగడ్డ లో భారీ అభినందన సభ జరుగుతుందన్నారు.ఈ సభకు రెవెన్యూ శాఖామా త్యు లు అనగాని సత్యప్రసాద్ తో పాటు ఇతర కేబినెట్ మంత్రు లు కూటమి నాయకులు హాజరుకానున్నారు. కావున., జనసైనికులు, టిడిపి, బిజెపి పార్టీ కార్యకర్తలు అధికసం ఖ్యలో పాల్గొనాలని జనసేనపార్టీ తరపున పిలుపునిస్తు న్నాము అని తెలిపారు.ఈ సమావేశంలో జనసేనపార్టీ రేపల్లె పట్టణ నాయకులు మలిశెట్టి సాయి, దేవరపల్లి గురుబ్రహ్మేశ్వ రరావు, దేవగిరి శంకర్, పరిశా పవన్ కళ్యాణ్, తోట లంకేష్, కొక్కిలిగడ్డ వంశీకృష్ణ, మరియు అంజి,బచ్చు సాయి పాల్గొన్నారు.

## వాలిచర్లలో టీడీపీ సభ్యత్వ నమోదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల పంచాయతీలో టిడిపి సభ్యత కార్యక్రమం గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవి రెడ్డి రాజారాం రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాలనారాయణ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలా బసవయ్య, కత్తి మోజేష్ కత్తి ఏబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల పార్టీ పేద ప్రజల మన్నులను పొందేందుకు పేదల ఆకలి తీర్చేందుకు ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అండగా ఉండి రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు అండగా ఉం టుందని తెలియజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు సహకారం ఉం టుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి పడిపూజ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్కవరం గ్రామంలో గ్రామ శివాలయ ప్రధాన అర్చకులు ప్రకాష్ రావు శర్మ ఆధ్వర్యంలో శివాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు పూజారులు వాసు శర్మ కామేశ్వర శర్మ స్వామి వారి అభరణాలు స్వామివారిని అలంకరించి పురవీధుల లో ఊరేగింపు చేసి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి గంధం పసుపు చందనం పాలు పెరుగు నెయ్యి తేన లతో అభిషేకం చేసి ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. మాల ధరించిన స్వాములు పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాలధారణ స్వాములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హాకీ పోటీలకు ఎంపికైన మైనంపాడు విద్యార్థులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా బాలురు, బాలికల జట్లు తరఫున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు విద్యార్థులు ఏ.లోహిత, ఏం. నరేంద్ర ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు డివి ఎల్ నరసింహారావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 9 నుండి 13 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారని పిఈటీ తిరుమలశెట్టి రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిక్షదాతలకు అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రహదారి వెళ్లే మార్గంలోని అయ్యప్పస్వామి పీఠం అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు గురువారం మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షదాతను పీఠం పట్టువస్త్రంతో స్వాములు సత్కరించి అభినందన తెలియ జేసి మాలధారణ స్వాములకు భోజనవితరణ అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు మాలధారణ స్వాములు, స్థానికులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కోవూరు గ్రామంలో మండల వ్యసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో ప్రపంచ నేలదినోత్సవం, ఆత్మ ఒంగోలు సౌజన్యంతో రైతులకు భూసార పరీక్షా ఫలితాల విశ్లేషణ పత్రాలను కందుకూరు సహాయ వ్యవసాయ సహాయకులు పి.అనసూయ రైతులకు పంపిణీ చేశారు. అనసూయ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రాజెక్టు ద్వారా కేంద్రీయ విద్యాలయ స్కూల్ కందుకూరు ప్రిన్సిపాల్ అర్జున్ సింగ్ స్కూల్ పిల్లల ద్వారా సోయిల్ స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్టు ద్వారా మట్టి నమూనాలను సేకరించే పద్ధతి, పరీక్షించే విధానాలను, నేల యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఐ వెంకటేష్, ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ లాబ్ కందుకూరు వ్యవసాయ అధికారిని వి.గీతాప్రకాష్,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మయాంక్, జె.జ్యోతి, శ్రీరంగ, కేంద్రీయ విద్యాలయం స్కూల్ టీ జి టీ టీచర్ కె. పృథ్వీరాజ్, ఆత్మ ఒంగోలు ఎటీఎం. రామిరెడ్డి. కోవూరు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు, గ్రామ పెద్దలు నాదెండ్ల వెంకటరమణయ్య, ఎన్.మాధవ,రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలో డిసెంబర్ 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు కావున రెవెన్యూ సదస్సులను సద్వని చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ బ్రహ్మయ్య కోరారు. డిసెంబర్ 6 ఇలపావులూరు, 7న పల్లామల్లి, 9న చంద్రపాడు, 10న దేవరపాలెం, 11న నిప్పట్లపాడు అయ్యప్పరాజుపాలెం, 12న చీమకుర్తి, 13న పాటిమీద పాలెం, 16న గోనుగుంట, మువ్వవారిపాలెం, 17న కె.వి.పాలెం, ఏలూరువారి పాలెం, 18న చినరావిపాడు, 19న రామచంద్రాపురం పుట్టచెరువుపాలెం, 20న బోదవాడ, 21న రంగ సాయి పురం, 23న నేకునం బాదు, 24న తొర్రగుడిపాడు, 26న బండ్లమూడి, 27న పి. నాయుడుపాలెం, 28న కె. వి. అగ్రహారం, 30న ఎర్రగుడిపాడు, 31న మంచికలపాడు, జనవరి రెండో తేదీ ఆర్.ఎల్ పురం, 3న మైలవరం, 4న పులికొండ, 6న భూసరపల్లి, 7న జి.ఎల్ పురం, 8వ తేదీ పిడతలపూడితో రెవెన్యూ సదస్సులు పూర్తవుతాయని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు

**వెలిగండ్లలో...**

రేపటి నుండి ఈనెల 28 వరకు మండలంలోని రెవెన్యూ విలేజ్లలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ సువర్ణ తెలిపారు. మండలంలోని ఆయా రెవిన్యూ పరిధిలో వారు ఆయా తేదీలలో భూ సమస్యలపై దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ రెవెన్యూ సమస్యలను తమ అర్జీ రూపాన్ని అందించినచో పరిష్కరిస్తామని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## నేల ప్రాముఖ్యతను రైతులకు తెలియపరచాలి




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: నేల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేసి భూ కాలుష్యం తగ్గించడానికి రైతు వంతు సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.వందన రెడ్డి తెలిపారు. గురువారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా నేల ప్రాముఖ్యత గురించి పై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. విచక్షణ రహితంగా రసాయనికి ఎరువులు వాడ రాదని తప్పకుండా భూసార పరీక్ష ఫలితాల అనుసరించి మాత్రమే ఎరువులు వేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. విస్తీర్ణాధికారి శ్రీలేఖ, గ్రామ వ్యవసాయ సహాయకులు మీరావలి, సమీర్ పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలి: ఏవో




పొదిలి, మేజర్‌న్యూస్:రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకొని, సేంద్రియఎరువులు వాడని మండల వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ సూచించారు. గురువారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పొదిలి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల నందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పురుగుమందులను వాడుకును తగ్గించి సంప్రదాయకమైన సేంద్రియ ఎరువులను, పచ్చి రొట్టె ఎరువులను వాడాలని ఏవో వివరించారు. దీనివల్ల భూమి గుల్లబారి సాహసిద్ధంగా భూమి సారవంతంగా మారును అని సాగు వ్యయం తగ్గించుకోవచ్చని,రాబోవు తరాలకు వ్యవసాయ భూమిని అందించిన వాళ్ళం అవుతామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలంలో అంబేద్కర్ పార్కు ఏర్పాటుచేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు నివాసాల సమీపంలో నిర్మించ తలపెట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని నిలుపుదల చేసి ఆ స్థలంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పార్కు ఏర్పాటుచేయాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు ప్లాంట్ నిర్మాణం చేయ తలపెట్టిన స్థలాన్ని గురువారం పలు ప్రజా సంఘాల నాయకులు పరిశీలించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకించడం లేదని, ప్రజల నివాసాల సమీపంలో నిర్మాణం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల నివాసాలకు దగ్గరగా, మురుగు పారుదల అవకాశం లేనిదగ్గర ఈ ప్లాంట్ నిర్మాణం చేయ తలపెట్టడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ప్లాంట్ నిర్మాణం చేయాలంటే ప్రజల నివాసాలకు 1కిలోమీటరు నుండి 3కిలో మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.బాబూరావు, బలహీన వర్గాల సమాఖ్య నాయకులు గోసాల ఆశీర్వాదం, కే.వి.పి.ఎస్. నాయకులు ఎల్.జయరాజు, పి.యూ.సీ.ఎల్. నాయకులు దుడ్డు విజయ్ సుందర్, సవనం శామ్యూల్, స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి ఇద్దరు కూలీలు దుర్మరణం

**విద్యుత్ లైన్ తీగలు లాగుతుండగా ప్రమాదం**



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నారి కట్ల గ్రామ సమీపంలో నిమ్మ తోటలో విద్యుత్ లైన్లు ఏర్పాటు పనులు చేస్తుండగా పొలంలో ఉన్న తీగ తగిలి గురువారం విద్యుత్ షాక్ గురై సంకుల రంగారావు(30), వంటేరు నాగరాజు (31)అనే కూలీలు దుర్మరణం చెందారు. తీవ్రంగా విద్యుత్ శాఖ గురైన వీరిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు గ్రామానికి చెందినవీరు అదే గ్రామానికి చెందిన నలుగురితో కరెంటు లైన్ తీగలు లాగే పనుల కోసం వచ్చారు. మృతుడు సంకుల రంగారావుకు భార్య, కుమారుడు కూతురు ఉన్నారు,ఒంటేరు నాగరాజు కూడా భార్య, కుమారుడు కూతురు ఉన్నారు. పంచనామా నిమిత్తం మృతదేహాలను పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో ఉంచారు.

విషయం తెలిసిన మృతుల బంధువులు పెద్ద ఎత్తున వైద్యశాల వద్దకు చేరుకు న్నారు. మృతుల కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరులను కంటతడి పెట్టిస్తుంది. సమాచారం అందుకున్న ఎస్సై రాజ్‌కుమార్ వైద్యశాలకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల్లో పొగాకు పంట పరిశీలన



కొండేపి, మేజర్‌న్యూస్: గురువారం కొండేపి పొగాకు బోర్డు పరిధిలోని వివిధ గ్రామాలను పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ సిబ్బందితో కలసి పొగాకు పంటలను సందర్శించటం జరిగినది. ఈసందర్భంగా అధిక వర్షపాత సమయంలో పొగాకు పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. ఇటీవల వాతా వరణ శాఖ విడుదల చేసిన ఫెంగల్ తుఫాను హెచ్చరికలు కారణంగా ప్రకాశం జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వర్షపాతం నమోదవు తుందన్నారు. ఈ వర్షపాత ప్రభావాన్ని తగ్గించడానికి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## 7న మండల సర్వసభ్య సమావేశం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 7వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఒంగోలు అన్నమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో, ప్రజా ప్రతినిధులు విధిగా హాజరుకావాలని కోరారు.

## నీళ్లకోసం రోడ్డెక్కిన బీసీ కాలనీ మహిళలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: వానా కాలంలోనూ ప్రజలకు నీటి కష్టాలు తప్పడంలేదు. గురువారం పుల్లల చెరువు మండల కేంద్రంలోని తాగునీటి కోసం మహిళలు రోడ్డెక్కారు. ఖాళీ బిందెలు, పెద్ద పెద్ద డ్రమ్ములతో వినుకొండ రోడ్డులోని బీసీ కాలనీ మహిళలు ఆందోళనకు దిగారు. త్రాగునీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలంలో తప్ప వానా కాలంలో ఏనాడు నీళ్లకోసం ఇక్కట్లు పడలేదని అన్నారు. రోడ్డుపై అడ్డంగా బైఠాయించడంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకుని వెంటనే స్పందించి పంచాయితి కార్యదర్శి ఎలిక శ్రీనివాసులు సమస్యను గుర్తించి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

## ఆర్ఎల్‌పురంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



చీమకుర్తి, మేజరన్యూస్: ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన ఆర్ఐ పురం గ్రామంలో చీమకుర్తి మండలంలో కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ పాలి క్లినిక్ ( డాక్టర్ శివకృష్ణ ) వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది . ఈ శిబిరంలో వైద్య సేవలను డాక్టర్, ఉదయ కుమార్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, డాక్టర్.సుజని ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు,డాక్టర్. రామాంజనేయులు సాదారణ వైద్యనిపుణులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 160 మంది రోగులకు ఇ.సి.జి.,, షుగర్., బి.పి.,పరీక్షలు నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రి వారు ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందని క్యాంప్ కార్డినేటర్ రత్న కుమార్ తెలిపారు.

## ఎస్ఐగా మహేంద్ర బాధ్యతలు స్వీకరణ




జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల ఎస్సైగా బి.మహేంద్ర గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇతను నెల్లూరు జిల్లాలో కొండాపురం బుచ్చిరెడ్డి పాలెం స్టేషన్లో ఎస్ఐగా విధులు చేపట్టి సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడికి రావడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐగా పనిచేస్తున్న పున్నారావు ఒంగోలు టూ టౌన్ ఎస్ఐగా బదిలీపై వెళ్లినట్టు తెలిసిందే. అయితే ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట కోడి పందాలపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టేందుకు శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేస్తామని అందుకు ప్రజలు సహకరిం చాలని ఆయన సందర్భంగా తెలిపారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో భూసమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీ నుండి 21వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ వి లావణ్య గురువారం తెలిపారు. 6వ తేదీ బద్దిపూడి, 10-ఉలవపాడు, 11-భీమవరం, 12-రామాయపట్నం, 13-కరేడు గ్రామాల్లో, 17-ఆత్మకూరు, మన్నేటికోట, 18-వీరేపల్లి, చాగొల్లు, 19-కిష్టాపురం, 21-చాకిచర్ల, పెద్దపట్టపు పాలెం రైతులు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## ప్రతి ధాన్యం బస్తాను కొనుగోలు చేస్తాం: మంత్రి పార్థసారధి

వేమూరు (భట్టిప్రోలు), మేజర్ న్యూస్: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం వేమూరు నియోజకవర్గంలోని జంపని, కొల్లూరులో మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఆనందబాబులు వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అధైర్యపడాల్సిన పనిలేదని రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. నిబంధనల మేరకు 17 శాతం నుండి 22 శాతం వరకు తేమ ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అందుకు విరుద్ధంగా మిల్లర్లు ప్రవర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను ధాన్యం కొనుగోలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు సమస్యలు తెలుసుకున్న మంత్రి అక్కడే ఉన్న జిల్లా జాయింట్ కలెక్టర్‌కు రైతులు ఇబ్బందులు పడకుండా సజావుగా ధాన్యం అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని అట్టి మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ శాతంలో వ్యత్యాసం చూపి మిల్లర్లు రైతులు వద్ద నుంచి తరుగు రూపంలో ఎక్కువ మోతాదులో ధాన్యం వసూలు చేస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేయగా అలా చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో చూసిన శాతానికి మిల్లర్లు కొనుగోలు చేయాలని ఆ విధంగా కాకుండా మిల్లుకు వెళ్లిన తర్వాత మళ్లీ శాతం చూడటం సహేతుకం కాదన్నారు. ఈ విషయంపై మిల్లర్లకు సూచనలు ఇవ్వాలని జెసిని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాల్లో దళారులు ప్రవేశించి రైతులను దోపిడీ చేశారని, ప్రస్తుత ప్రభుత్వంలో దోపిడీ దారులకు తావు లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో జెసి ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ, జిల్లా సివిల్ సప్లయి అధికారి విలియమ్స్, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు, షేక్ హనీఫ్, వేల్పుల రవి ప్రసాద్, వట్టిప్రోలు యోబు, అమ్మిశెట్టి కిషోర్, మన్నే పసి, గొట్టిపాటి నరహరి ప్రసాద్, తహసిల్దార్ సుశీల,ఇన్చార్జి ఏడిఏ విజయ్‌బాబు, మండల వ్యవసాయ అధికారి సునీత, వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అధికారులతో మంత్రి గొట్టిపాటి క్షేత్రస్థాయి సమీక్ష



అద్దంకి, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో నిర్వీర్యమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం విద్యుత్ రంగానికి సంబంధించి ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల సీఎండీలతో ఆయన క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే 6 నెలలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాతో పాటు పలు అంశాలను చర్చించారు. ఆరు నెలలకు సంబంధించి విద్యుత్ వినియోగం, డిమాండ్‌కు అనుగుణంగా ఏ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలనే దానిపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు భారం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు భారం లేకుండా విద్యుత్ కొనుగోళ్లు ఉండాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు చేసిన చారిత్రాత్మక తప్పిదాలు ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారాయని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, అందుకు అనుగుణంగానే విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ ఎదురు కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో ఉత్పత్తిని డిమాండ్ మేరకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

# యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలిటెక్ ఫెస్ట్‌ను ప్రారంభించిన మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా నేడు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నేటి యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవలసిన అవసరం ఉందని రాష్ట్రా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన రీజనల్ పాలీ టెక్ ఫెస్ట్ -2024 కార్యక్రమాన్ని రాష్ట్రా సాంఘిక సంక్షేమ శాఖ, మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రీజనల్ పాలీ టెక్ ఫెస్ట్ -2024 కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచనలకు అనుగుణం వివిధ ప్రాజెక్ట్‌లను ఆచరణ రూపంలోకి తీసుకురావడం, ఎంతో సంతోషదాయకమన్నారు. జిల్లాలో విద్యా రంగానికి, ఈ కళాశాల స్థాపనకు మాజీమంత్రి కీ.శే దామచర్ల ఆంజనేయులు కృషి ఎనలేనిదన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ లేని రంగం లేదని, నేడు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ శాఖకు సాంకేతికతను జోడించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని అన్నారు. ఈ కళాశాల ఆవరణలోనే ఒక పోస్ట్ మెట్రిక్ కళాశాలకు స్థలం కేటాయించడం, ఈ విద్యా సంవత్సరంలోనే రూ 9 కోట్ల రూపాయలతో కళాశాల నూతన భవన నిర్మాణానికి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థి దశ నుండే వృత్తి నైపుణ్యాన్ని పెంపొం దించు కుంటూ ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు సూచించారు. ఎపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనా రాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకొని మంచి వాతావరణంలో కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకొనే విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజన వసతులు, మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్ట్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య శాఖ జెడి పద్మా రావు, ప్రిన్సిపాల్ పివిఎల్‌ఎన్ శివ ప్రసాద్, కార్పొరేటర్ సురేష్ బాబు, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలేవి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో అంతరించిపోతున్న వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో అంతరించి పోతున్న వన్యప్రాణుల, అరణ్యాల రక్షణ, వాటి నివాసాల పునరుద్ధరణ, ప్రజల పోకడలు, వేట వ్యతిరేక ప్రయత్నాలు, పరిరక్షణపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు, నిధులు, అక్రమ వ్యాపారంపై చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల శాఖ సహాయక మంత్రి కీర్తివర్ధన్‌సింగ్ వివరణ ఇచ్చారు. వన్యప్రాణుల రక్షణ చట్టం 1972 క్రింద అంతరించిపోతున్న వన్యప్రాణుల రక్షణ, పరిరక్షణకు జాతీయ ప్రకృతి ఉద్యానవనాలు, అభయారణ్యాలు, పరిరక్షణ కేంద్రాలు మొదలగు రక్షిత ప్రాంతాలను ప్రభుత్వం సృష్టిస్తుందన్నారు. పర్యావరణ చట్టం 1986 కింద రక్షిత ప్రాంతాల చుట్టూ సున్నిత ప్రాంతాల ఏర్పాటు చేయడం, అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులకు అత్యధిక రక్షణ కల్పించుటకు పలు కార్యక్రమాలు నిర్వహణకు రాష్ట్రాలకు ఆర్థికసహాయాన్ని కేంద్రం అందిస్తుందని తెలిపారు. 2020-21 నుండి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి, కర్నూలు, గుంటూరు, చిత్తూరు జిల్లాలలో అంతరించిపోతున్న 18 జాతుల వేట, అక్రమ వ్యాపారం జరిగిందని, దేశం మొత్తంలో 3,682 పులులు వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 63 వున్నాయని, దేశం మొత్తంలో 13,874 చిరుత పులులు వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 569 వున్నాయని తెలిపారు. వీటితో పాటు ఏనుగుల రక్షణకు గత 5 సంవత్సరాలలో దేశం మొత్తంలో కేంద్ర పథకాల క్రింద రూ. 865 కోట్లు నిధులు విడుదల చేయబడగా, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 10.50 కోట్లు విడుదలయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. అంతర్జాతీయ వాణిద్యం, వలస జాతుల పరిరక్షణ, అంతర్జాతీయ తిమింగల కమిషన్, ప్రపంచ వారసత్వ సమావేశాలలో భారతదేశం భాగస్వామిగా వుండి జంతు, వృక్ష జాలాల పరిరక్షణ, పర్యావరణ సౌకర్యాల ఏర్పాట్లు చూస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.



### 7న మాగుంట ఒంగోలుకు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 7న ఒంగోలు రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం ఉదయం 8 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10కి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా పాఠశాల విద్యా శాఖ వారు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించు సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 3 గంటలకు ఒంగోలులో నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో జరుగు అత్యవసర సమావేశంలో పాల్గొంటారు. 5 గంటలకు ఒంగోలు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి మండల ప్రత్యేక అధికారులతో సమావేశమై ఈ నెల 6 నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ నెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, ఈ నెల 6 తేదీ నుండి జరగనున్న రెవిన్యూ సదస్సులకు సంబంధించి షెడ్యూలు, ప్రచారం, అవగాహన కార్యక్రమాలు, ఏర్పాట్లు, నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ, ఏర్పాట్లపై మండల ప్రత్యేక అధికారులతో సమీక్షిస్తూ తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఒ లక్ష్మి ప్రసన్న, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెదగోగులపల్లెలో ప్రపంచ నేల దినోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె రైతు సేవాకేంద్రం నందు గురువారం ప్రపంచ నేలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ రైతులతో సమావేశం నిర్వహించి రైతులు తమ భూములకు సంభందించి భూసార పరీక్షలు చేయించుకుని శక్తివంతమైన సారవంతం కలిగేలా సేంద్రీయ ఎరువులను ఉపయోగించుకోవాలని సారవంతమైన భూములలో పంటలు అధిక దిగుబడి సాధించవచ్చని రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు రైతులకు భూసార పరీక్షల ఫలితాలు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, సిబ్బంది ఏ.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## చెత్త దిబ్బలను తొలగించండి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజల జనవాసాల మధ్య కొందరు ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించుకుని చెత్తాచెదారం ఎరువుల దిబ్బలు వేసినట్లు వెంటనే తొలగించి ఆరోగ్యాలు కాపాడాలని పంచాయతీ, రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించు కోకుండా పారిశుద్ధ్య నిర్వాహణపై నిర్లక్ష్యం వహిస్తుండటంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని యాదవ్ బజార్ నుండి ఏనిమెట్ట వెళ్లే రహదారి మధ్యలో కొందరు రెవెన్యూ, పంచాయతీలకు చెందిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని చెత్తాచెదారం ఎరువులు వేయడంతో నిరంతరం పందులు తిరుగుతూ దుర్గంధభరితమైన వాసన వస్తున్నట్లు తీవ్ర అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా ఇటీవల కురిసిన వర్షాలకు మురుగునీరు వలన దోమలు ఈగలతో అంటు వ్యాధులు విషజ్వరాలు వస్తున్నట్లు తక్షణమే స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి చెత్తదిబ్బలు తొలగించి సమస్యను పరిష్కరించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని మా ఆరోగ్యాలను కాపాడాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆర్డీఎస్ కిట్స్ కిట్లు పంపిణీ చేసిన సౌజన్య



పిట్టవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని మంతెన వారిపాలెం యూనిట్ కొత్తపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు ప్రకృతి వ్యవసాయ అధికారిణి ఎల్‌టు సౌజన్య రైతులకు 30 ఆర్డీఎస్ కిట్స్ అందజేశారు. మరి కొందరు రైతులు కు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి అందజేశారు. మహిళా రైతులు కు సౌజన్య చేతుల మీదుగా కిట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో దాసి దీన బాబు రైతులు అక్కల వెంకటరెడ్డి, అక్కల బుజ్జమ్మ, ఆట్ల శివలక్ష్మి,చంద్రశేఖర్ రెడ్డి, దోమ వెంకటరామిరెడ్డి, దోమ చిన్న వెంకటరెడ్డి, ఐ సి ఆర్ పి అన్నం సుమతి, రజనీ, కుసుమ, లావణ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో భేష్ - అందరితో శభాష్

- ఫ్రెండ్లీ పోలీసులుగా ప్రజల నుండి మన్ననలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పోలీస్ ఈ పేరు వినగానే చేతిలో లాఠీ నెత్తిమీద మూడు సింహాల టోపీ గుర్తుకు వస్తుంది. శాంతి భద్రతల పరిరక్షణలో ఖాకీల పాత్ర ఎనలేనిది. సరిహద్దుల్లో సైనికులు ఎలాగో అంతర్గత భద్రతను కాపాడటంలో పోలీస్‌లే నిజమైన హీరోలు. ఎన్నో భాధ్యతలు మోస్తున్న పోలీస్‌లు తమ వృత్తి నిర్వహణలో వ్యక్తిగత జీవితాలను త్యాగం చేస్తున్నారు. వారి ఆరోగ్యం కూడా పట్టించుకోకుండా విధి నిర్వహణలో ముందుకు సాగిపోతున్నారు. ఈ కోవలోకి చెందిన పోలీసులు యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని పోలీసులు యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సిహెచ్ ప్రభాకర రావు భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వృత్తి పరంగా సమాజంలో అందరితో కలిసిపోతూ ఫ్రెండ్లీ పోలీస్ అనిపించుకుంటూ తన భాధ్యతలు నిర్వహిస్తున్నాడు. తాను తన సిబ్బందితో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ మండలంలో నేరాలను అరికడుతూ శభాష్ పోలీస్ అని అనిపించుకుంటున్నారు.

నేర నియంత్రణలో తనకు తానే సాటి.................

ప్రతిరోజూ గ్రామాల్లో సందర్శించి మహిళలపై జరుగుతున్న దాడులు,చట్ట వ్యతిరేక కార్యకలాపాల సమాచార సేకరించి వాటిని ఇక మీదట గ్రామాల్లో జరగకుండా చర్యలు తీసుకుంటున్నాడు. మహిళల భద్రత ,పాత, కొత్త నేరస్తులపై నిఘా ఉంచి మహిళలు, చిన్న పిల్లలపై నేరాలను జరగకుండా అందరికీ అవగాహన కల్పిస్తున్నాడు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ, తన సిబ్బందితో పేకాట శిబిరాలుపై దాడులు చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాలను జరగకుండా చర్యలు తీసుకుంటున్నాడు. ప్రతిరోజూ శభాష్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.అలాగే సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు, పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో అవగాహన కల్పించారు.

అక్రమ మద్యం అమ్మేవారిపై ప్రత్యక దృష్టి..................

కూటమి ప్రభుత్వం ఏర్పడి మద్యం అమ్మకాలు కొనుగోళ్లు ప్రభుత్వం నుంచి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించింది. ఈ క్రమంలో గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం అమ్మేవారిని పట్టుకుని వారిపై కేసులు పెట్టి అక్రమ మద్యన్ని నివారిస్తున్నాడు. గత ప్రభుత్వం మద్యం అమ్మినవారి పై బైండవర్ కేసులు నమోదుచేశారు. అలాగే నాటు సారా బట్టిలాపై ఉక్కుపాదం మోపుతున్నాడు. అక్రమ మద్యాన్ని పట్టుకొని ప్రభుత్వానికి ఆదా చేస్తూ ఇటు నేర రహిత సమాజం కోసం అటు అక్రమ మద్యం నిషేధంలో తన మార్కు చూపెడుతున్న పోలీసు అని అంటున్నారు.

## వీధి కుక్కల బెడదకు చిట్కా పాటిస్తున్న భీమా వారి పాలెం

%బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం బీమా వారి పాలెం వీధి కుక్కల బెడదకు చక్కటి చిట్కా పాటిస్తున్నారు. పెట్రోల్ లా కనిపించే రంగు నీరు డబ్బాలు ఇంటి ముంగిట కట్టటం వలన అది చూసి కుక్కలు రావడం లేదని అప్పటినుండి కుక్కలు ఇంటి ముంగట నిలబడడానికి జంపుతున్నాయని తెలిపారు స్థానికులు.

## పంటల మార్పిడితో భూసారాన్ని పెంచుకోండి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసే పంటలను ప్రతి ఏడాది పంట మార్పు విధానంలో పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ రైతులకు సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద గురువారం నేల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ప్రధాన పంటలు వేసే 45 రోజులు ముందుగా వరిలో జీలుగుతో పాటు 30 రకాల విత్తనాలతో పచ్చి రొట్టె ఎరువులు వేసి దమ్ములో దున్నుకుంటే భూసారం, పంట దిగుబడి పెరుగుతుందని, అలాగే మిరప, కంది, పత్తి తదితర పంటలు సాగు చేసే 45 రోజులు ముందుగా 30 రకాల విత్తనాలతో పిఎండిఎస్ వేసుకొని దున్నుకొని ప్రధాన పంటలు సాగు చేసుకుంటే భూమిలో కర్బనం శాతం పెరుగుతుందని, తద్వారా పంట దిగుబడులు పెరుగుతాయని, భూసారం పెరుగుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ యూనిట్ ఇంచార్జి మేదరమెట్ల వేణుగోపాల్, ఐసిఆర్‌పిలు, గ్రామ వ్యవసాయ సహాయకులు శోభారాణి, బి.నరేంద్ర, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## భూమి ఆరోగ్యం కాపాడుకోవడం మనందరి బాధ్యత



అద్దంకి, మేజర్‌న్యూస్: భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయం లో నిర్వహించిన ప్రపంచ భూమి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పురుగుమందుల ఎక్కువగా వాడకం వలన భూమి ఆరోగ్యం దెబ్బతింటున్నాయని కావున వీటి వాడకం తగ్గించాలని, భూమి లో సేంద్రీయ కర్బనం తగ్గి పోతున్నందువలన దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయని తెలిపారు. పొలాల్లో ప్లాస్టిక్ కవర్లు ఎక్కువగా ఉంటున్నాయని ఇవి భూమి లో కలవడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని అందువలన ఇవి లేకుండా చూసుకోవాలని సూచించారు. పచ్చిరొట్ట పైరు సాగుచేసి భూమి లో కలియదున్నడం వలన సేంద్రీయ కర్బనం పెరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులకు భూసార పరీక్షా ఫలితాలు అందించి, భూమి లో ఉన్న లోపాల గురించి తెలియజేసారు.

## రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలి



దర్శి, మేజర్‌న్యూస్: రాజంపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులకు ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అబ్దుల్ సత్తార్ షేక్ రైతులకు మనం సాగు చేసుకునే నేల గురించి, నేల ఆరోగ్యం మన భవిష్యత్తు కోసం చాలా ముఖ్యమైనది అని అన్నారు. నేల ఆరోగ్యం మెరుగుపడినప్పుడు, పంటల దిగుబడి పెరుగుతుంది. నేల ఆరోగ్యం మెరుగుపడినప్పుడు, నీరు మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. నేల ఆరోగ్యం మెరుగుపడినప్పుడు, వాతావరణ మార్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించడం పశువుల ఎరువులు ఎక్కువగా వాడకం పెంచాలని కోరారు. నేల పరీక్ష, నేల సంరక్షణ గురించి తెలియజేయడం నేల ఆరోగ్యం, మట్టి పరీక్షలు నిర్వహించే కార్యక్రమాలు వ్యవసాయశాఖ పరిధిలో నిర్వహించబడుతున్నాయని రైతులకు తెలియజేశారు.

## నేటి నుండి రెవిన్యూ సదస్సులు

కొండేపి, మేజర్‌న్యూస్: నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు గ్రామాల్లో ఉన్నటువంటి భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కొండపి తాసిల్దార్ మురళి తెలియజేశారు. ఈ గ్రామ సభలకు గ్రామంలోని ప్రజలు పాల్గొని వారి భూమికి సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే ఈ గ్రామ సభలో పరిష్కరించుకోవచ్చు అని ఆయన తెలియజేశారు.

## గ్రామ సభలకు అధికారులు రికార్డులతో హాజరవ్వాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో శుక్రవారం నుండి జనవరి 8వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులకు అధికారులందరూ తమ తమ రికార్డులతో తప్పకుండా హాజరుకావాలని తహసిల్దార్ శ్రీకాంత్ కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్వోలు సచివాలయ సిబ్బంది, తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో విఆర్వోలు పర్యవేక్షణ చేసి ఆయా గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీలోని పాఠశాలల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని మొదటి రోజైన 6వ తేదీన వేంపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు జరుగుతుందని తహసిల్దార్ అన్నారు. రెవిన్యూ సదస్సులలో వ్యవసాయానికి సంబంధించిన ఏ సమస్యలు ఉన్న రైతులు తెలియజేయాలని వాటిని పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పి ఎస్ ఆర్ మూర్తి, రీసర్వే డిటి ఏ.స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: గ్రామ సభను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి తహసీల్దార్ జీ శ్రీచరణ్ తెలిపారు. గ్రామపంచాయతీల వారీగా ఈ గ్రామసభలు నిర్వహి స్తున్నట్లు ఆయన వెల్లడించారు. అద్దంకి మండలంలో 6వ తేదీ మణికేశ్వరం, కొంగపాడు గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయన్నారు. 10న వెంపరాల, 11న మైలవరం, 12న చక్రాయపాలెం/ గోపాలపురం, 13న ధేనువకొండ, 17న కలవకూరు, 18న శింగరకొండ పాలెం, 19న నన్నూరపాడు/మోదేపల్లి, 20న కుంకుబాడు, 21న తిమ్మాయ పాలెం/ రామాయపాలెం, 24న కొటికలపూడి, 26న బొమ్మనం పాడు / జార్లపాలెం, 27న చిన్నకొతపల్లి/ గోవాడ, 28న నాగులపాడు/వెం కటా పురం, 31న దక్షిణ అద్దంకి, 2న. వేలమూరిపాడు/ విప్పర్లవారిపా లెం. 3న ఉత్తర అద్దంకి, 4న ధర్మవరం / శంఖవరంప్పాడు, 7న ఉప్పలపాడు, 8న నరసింహాపురంలో గ్రామ సభలు జరుగుతాయన్నారు.